# రుణమాఫీ కిరికిరిపై ఆగ్రహజ్వాలలు

### రుణమాఫీ అందరికీ అమలు చేయాలి
### రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ..
### జిల్లా వ్యాప్తంగా ధర్నాలు.. అధికారులకు వినతులు

పెనుబల్లి, ఆగస్టు 22: ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణ మాఫీ అందరికీ అమలు చేయాలి మాజీ ఎమ్మెల్య సండ్ర వెంకటవీరయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గురువారం సత్తుపల్లి అంబేద్కర్‌సెంటర్ వద్ద సండ్ర ఆధ్వర్యంలో రైతు ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ చిత్తశుద్ధి లేని రుణ మాఫీ అని అన్నారు. ఎంతమందికి రుణమాఫీ ఇవ్వాలో శాస్త్రీయంగా లెక్కలు లేకుండా చేశారన్నారు.

పది సంవత్సరాలు అదే రైతులు అదే అకౌంట్లు ఉన్నాయి అప్పుడు లేని సాంకేతిక కారణాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయన్నారు. కీర్తి వస్తే వాళ్లది, అపకీర్తి వస్తే మానది అన్నట్లు చేస్తున్నది ఈ మంత్రులని మండిపడ్డారు.

మధిర, ఆగస్టు 22: మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

బోనకల్లు, ఆగస్టు 22: మండలంలో మధిర మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు.

ముదిగొండ, అగస్టు 22: బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటి ఆధ్వర్యంలో ముదిగొండలో ధర్నా చేపట్టారు.

ఎర్రుపాలెం, ఆగస్టు 22: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం రైతులు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తహసీల్దార్ ఉషాశారదకు వినతిపత్రం అందజేశారు.

ఖమ్మం రూరల్, ఆగస్టు 22: పంటల రుణమాఫీ అమలు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, సీసీఐ ఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ఆధ్వర్యంలో వేర్వేరుగా మండల వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.

కూసుమంచి,ఆగస్టు 22: బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్‌పాషా ఆధ్వర్యంలో గురువారం కూసుమంచిలో ఆందోళన చేపట్టారు.

తిరుమలయపాలెం, ఆగస్టు 22: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన బీరన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. అనంతరం ఏవో సీతారామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

కొణిజర్ల, ఆగస్టు 22: బీఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో కొణిజర్ల తహసీల్దార్ కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

వైరాటౌన్, ఆగస్టు 22: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు.

బోనకల్లు: ధర్నా చేస్తున్న నాయకులు

మధిర: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మం : నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

ముదిగొండ: నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఎర్రుపాలెం: తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం రూరల్: నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేస్తున్న మాస్‌లైన్ నాయకులు

కూసుమంచి: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

కూసుమంచి: వ్యవసాయశాఖ అధికారికి వినతి ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం: ఏవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొణిజర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొణిజర్ల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరాటౌన్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం: తహసీల్దార్ ఉషాశారదకు వినతి ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర: తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

పెనుబల్లి: బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి: తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర

నేలకొండపల్లిలో ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

## మాజీ మంత్రి అజయ్‌కుమార్ పర్యటన

అఫ్జల్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ఆగస్టు 22: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మజీ వైస్ చైర్మన్ అఫ్జల్ కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన టేకులపల్లికి చెందిన దొంగల నాగేశ్వరావు దశదిన కర్మకు హాజరయ్యారు. ఇటీవల మృతిచెందిన ప్రకాష్ నగర్‌కు చెందిన వేముల సాయికుమార్(29) కుటుంబీకులను పరామర్శించారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు వీరూనాయక్, బచ్చు విజయ్‌కుమార్, దేవభక్తుని కిశోర్, సాయి, గుత్తా రవి పాల్గొన్నారు.

## మధిర మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

మధిర, ఆగస్టు 22: మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మొండితోక లత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశంలో మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి, పారిశుధ్యం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ సన్యాసయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ విద్యాలత, కోఆప్షన్‌సభ్యులు కటారి రాఘవరావు, మున్సిపల్ కమిషనర్ అహమద్‌షఫీఉల్లా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలను సందర్శించిన అధనపు కలెక్టర్

బోనకల్లు, ఆగస్టు 22: మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్భాగాంధీ విద్యాలయాన్ని ఖమ్మం అధనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ గురువారం సందర్శించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సక్రమంగా అందేలా చూడాలని, సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్ పద్మావతి, స్పెషల్‌ఆఫీసర్ రాణికి సూచించారు. అనంతరం ఆయన విద్యార్థుతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గుగులోత్ లక్ష్మణ్ ఉన్నారు.

## 'విజయ' కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

కొణిజర్ల, ఆగస్టు 22: స్థానిక విజయ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. తొలుత కళాశాల చైర్మన్ పారుపల్లి కిరణ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌బాబు, డాక్టర్ వీ చిన్నయ్య, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లామా కోర్సుపై అవగాహన

మామిళ్లగూడెం, ఆగస్టు 22: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ) ప్రవేశపెట్టిన డిప్లొమా కోర్సుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ డీడీ బి.ఇందుమతి అవగాహన కల్పించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి వస్త్ర రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర విద్యార్థులకు 60 సీట్లు ఉన్నాయని, పూర్తి వివరాలు తెలుసుకునేందుకు www. iiht. telangana.gov.in చూడవచ్చని సూచించారు. ఏడీ విజయలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, నాయకుడు బిజ్జా వెంకటేశ్వర్లు, సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

మామిళ్లగూడెం, ఆగస్టు 22: ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ ఎ.వెంకట్రావు ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.1,65,000కు చెక్కును గురువారం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అందించారు.

## మెడికల్ కాలేజీలో సెక్యూరిటీ రూం ప్రారంభం

ఖమ్మం, ఆగస్టు 22: నగరంలోని మెడికల్ కాలేజీ మెయిన్ గేట్ వద్ద సెక్యూరిటీ రూమ్‌ను 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ గురువారం ప్రారంభించారు. దీనిని కాలేజీ ప్రిన్సి పాల్ సుంకర రాజేశ్వర్‌రావు, తన సతీమణి సుంకర స్వర్ణలత జ్ఞాపకార్థంగా నిర్మించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ సి.సరిత (అకడమిక్), డాక్టర్ కె.సుజనాగౌడ్ (అడ్మిన్ అసిస్టెంట్), ఆఫీస్ సూపరింటెండెంట్ ఆర్.మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ జీఎంసీ ఎం.పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఏవోగా పుల్లయ్య బాధ్యతల స్వీకరణ

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 22: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి(డీఏవో)గా డి.పుల్లయ్య గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని చాంబర్‌లో విధుల్లో చేరారు. ఇక్కడి డీఏవో విజయనిర్మల.. మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో పుల్లయ్య నియమితులయ్యారు. ఏడీఏ (టెక్నికల్) కూడా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారామయ్యకు నివాళి

చింతకాని, ఆగస్టు 22: మండలంలోని నేరడ గ్రామ రేషన్ డీలర్ మంకెన సీతారామయ్య (55) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం జరిగిన దశదిన కర్మకు మాజీ రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు హాజరై సీతారామయ్య చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, నన్నక కోటయ్య, ఆలస్యం శంకర్, కొల్లి వెంకయ్య, వెంకటలచ్చయ్య, బాబు తదితరులున్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

బోనకల్లు, ఆగస్టు 22: మండలంలోని ముష్టికుంట్ల ఎంపీపీఎస్‌లో డిప్యుటేషన్‌పై పనిచేసిన చిరునోముల ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు టీ లావణ్యను, ముష్టికుంట్ల హరిజనవాడ పాఠశాలకు చెందిన ఆర్ శ్రీదేవిని గురువారం పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం జీ పద్మావతి, నిర్మల, అరుణకుమారి, ఐఈఆర్‌పీ రాణి, అరుణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలిన మాస్‌లైన్ కార్యకర్తలు

వైరాటౌన్, ఆగస్టు 22: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన చలో హైదరాబాద్‌కు వైరా డివిజన్ నుంచి పార్టీ కార్యకర్తలు వాహనాల ద్వారా తరలి వెళ్లారని డివిజన్ కార్యదర్శి కే అర్జున్‌రావు తెలిపారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో నాయకులు తడికమళ్ళ సీతారాములు, లాలమ్మ, రమణ, మరియమ్మ, అచ్చమ్మ, హనుమంతు, బద్రి, బోడ నాగరాజశేఖర్ ఉన్నారు.

## బీటెక్ ఫలితాల్లో మదర్‌థెరిస్సా విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 22: గత జూలై నెలలో నిర్వహించిన బీటెక్ మొదటి సంవత్సరం రెండోవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో మదర్‌థెరిస్సా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం, విభాగాల అధిపతులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెనుబల్లి, ఆగస్టు 22: మండలంలోని యడ్లబంజరలో నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం చోటు చేసుకుంది. మోగపర్తి సన్నీబాబు బైక్‌పై వస్తూ నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఢీకొన్నాడు. దీంతో సన్నీబాబుకు గాయపడడంతో పెనుబల్లి ఆస్పత్రికి హాస్పిటల్‌కు, అక్కడ నుంచి ఖమ్మం తరలించి చికిత్స అందిస్తున్నారు.

## నాటిన ప్రతిమొక్కను బతికించాలి

పెనుబల్లి, ఆగస్టు 22: వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కల్లూరు ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలజ్యోతి గురువారం కల్లూరు ప్రాజెక్టు పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు వనాలు ఎంతో అవసరమని, నాటిన ప్రతిమొక్క బ్రతికేలా చూడాలన్నారు. మొక్కలు నాటడమనేది ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఆమె వెంట సూపర్‌వైజర్ సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **పడిత్యా రంగారావు**,S/o : **హరిసింగ్, వయస్సు**:38సం॥లు, **నివాసం** : బోడ్యా తండా గ్రామం, కొణిజర్ల మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్తు కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామపంచాయితీలోని చేరిన తనికెళ్ళ గ్రామరెవిన్యూ రికార్డు దాఖలా చేరిన నివేశన స్థలము విస్తీర్ణము : 118-50 లు=99.07 చ॥మీ॥ అందు గల ఇంటి నెం. 2-81 గాగల గృహము ఆర్‌సిసి నిర్మాణ వైశాల్యం 343 Sq.Fts, **డాక్యుమెంట్ నెం. 2107/2024**, అట్టి గృహము యొక్క వయస్సు : 15 సం॥లు వార్షిక అద్దె రూ.6,000/- అట్టి స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : వి.సాదుగారి ఇల్లు, **పడమర**: వి.శంకర్ గారి ఇల్లు, **ఉత్తరం** : గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము** : వి.గమ్మ గారి ఇల్లు.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **కర్నాటి నరేష్**, S/o : **నాగయ్య, వయస్సు**: 31సం॥లు, వృత్తి : ఉద్యోగం, **నివాసం** : ఇ.నెం. 2-125/1, ముచ్చర్ల గ్రామం, కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని రఘునాథపాలెం మండలం, యం.చింతగుర్తి గ్రామపంచాయితీ పరిధిలోని యం.చింతగుర్తి గ్రామ రెవిన్యూ సర్వే నెం.236/2/1/2/2 మిం.లే ప్లాటు నెం.117 గల మొత్తం విస్తీర్ణము :134.44 చ॥గ॥=112.40 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 9036/2021**, గలట్టి స్థిరాస్తినకు హద్దులు : అయిటు నెం.5లో గల ప్లాటు నెం.117 గలట్టి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర**: ప్లాటు నెం.127, **ఉత్తరం** : ప్లాటు నెం.118, **దక్షిణము** : ప్లాటు నెం.116.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

**CHANGE OF NAME**

*I, BELLAM VENKATESWATER RAO (Old Name) S/o. RAMDAS, ITI Welder, shall henceforth be known as BELLAMKONDA VENKATESWATER RAO (New Name) for the purpose of correction of wrong entires occurred in school records due to parental mistake.
KMM

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చింతకాని, ఆగస్టు 22: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని లచ్చగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. చింతకాని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాగులవంచ గ్రామానికి చెందిన అమర్లపుడి ప్రభుదాస్(41) తన ఇంటి వద్ద చెట్టు కొమ్మలు తొలగిస్తూ ఈ నెల 16న చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తూ కాలుజారి కిందపడ్డాడు. కుటుంబసభ్యులు ప్రభుదాస్‌ను ఖమ్మంలోని ఓ ప్రవేటు ఆస్పత్రిలో చేర్పించి అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పోందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుని తల్లి మార్తమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక సాయం

వైరారూరల్, ఆగస్టు 22: మండలంలోని పాలడుగు గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫ్లోరింగ్ చేయించేందుకు కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రూ.15వేలు గ్రామపెద్దలు, విశ్రాంత ఉపాధ్యాయుడు వనమా చిన్న సత్యనారాయణ హెచ్ఎం చావా శ్రీనివాసరావుకి అందజేశారు.

## రాజసాయి మందిరంలో అన్నదానం

పెనుబల్లి, ఆగస్టు 22: మండలంలోని వీఎం బంజరలో గల శ్రీరాజసాయి మందిరంలో పలువురు దాతలు అందజేసిన విరాళాలతో ఆలయ కమిటీ సభ్యులు గురువారం అన్నదానం నిర్వహించారు. ప్రతి గురువారం ఎవరైనా అన్నదానం చేయదల్చిన వారు ముందుగా ఆలయ కమిటీకి తెలపాలని చైర్మన్ జన్నారెడ్డి విజయ తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ భీమిరెడ్డి శ్యామల, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో బదిలీలకు ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 22: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ)ని సిబ్బంది నుంచి బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ, ఇన్‌చార్జ్ జీసీడీవో కేశవపట్నం రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఆగస్టు 1వ తేదీ నాటికి రెండేళ్ల కాల పరిమితి పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఎస్‌వోలు, పీజీసీఆర్‌టీలు, సీఆర్‌టీలు, ఏఎన్ఎమ్‌లు, పీఈటీలు దరఖాస్తు చేసేందుకు అర్హులని వివరించారు. సమగ్ర శిక్ష వెబ్‌సైట్‌లో ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## మండలంలో వైద్యశిబిరాలు

వేంసూరు, ఆగస్టు 22: వేంసూరు పీహెచ్‌సీ పరిధిలోని మర్లపాడు, భరణిపాడు, అడసర్లపాడు, కొత్తూరు గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 143 మందికి వైద్యులు ఇందుప్రియాంక, పల్లవి, వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీలు మౌనిక, ఉదయ్, బాబు, ఆరోగ్య సహాయకులు శ్రీలక్ష్మి, కృష్ణవేణి, నసీమ, రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చింతకాని, ఆగస్టు 22: మండలంలోని జగన్నాథపురం గ్రామంలో చింతకాని పీహెచ్‌సీ డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు డాక్టర్ ఆల్తాఫ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా పాతర్లపాడులో 131 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. సీహెచ్‌వో టీ వీరేంద్ర, సూపర్‌వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, పల్లె దవాఖానా వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఏవో సీతారామిరెడ్డికి సన్మానం

తిరుమలాయపాలెం, ఆగస్టు 22: ప్రతిభ అవార్డు పొందిన మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారామిరెడ్డిని గురువారం దళిత సంఘాల నేతలు సన్మానించారు. నాయకులు గుగ్గిళ్ల అంబేత్కర్, కొమ్ము పూల్య, చింతరాల నాగభూషణం, పోలెపొంగు వెంకటేశ్వర్లు, గంట కృష్ణ, గుగ్గిళ్ల అశోక్ పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

వేంసూరు, ఆగస్టు 22: మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకుతో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంఏ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారోజు సురేష్, కాంగ్రెస్ నాయకులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, సీపీఎం పార్టీ నుంచి కొత్తా సత్యనారాయణ, బీజేపీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నుంచి మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత

మధిర రూరల్, ఆగస్టు 22: మండలంలోని వంగవీటి గ్రామానికి చెందిన భూక్యా ఉమ